24.6.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 25, విడిప్రతి: రూ. 2.00 లు
Phone : 27354 Regd. No. HNL 78

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# కోట్లకు ఎసరు?

వచ్చే ఎన్నికల్లో సొంత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గట్టెక్కించడానికి ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు తన రాజకీయ మంత్రదండాన్ని ప్రయోగిస్తారా ? ఇటీవలి ఏఐసిసి సమావేశాల సందర్భంగా అన్ని వర్గాల అభిప్రాయాలు తెలుసుకున్న మీదట రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై పి.వి. ఒక నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. దీంతో పి.వీజీ ఏ క్షణం ఏ నిర్ణయం తీసుకుంటారోనని రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

ఢిల్లీ నుంచి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం పీవి రెండు రకాల ప్రత్యామ్నాయాల్ని యోచిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వీస్తున్న ప్రస్తుత తరుణంలో అన్ని వర్గాలను కూడగట్టుకొని తెలుగుదేశాన్ని 'ఢీ' కొనే

> అనారోగ్యం
> సాకు చెప్పి
> ఇంటికి పంపే
> ఆలోచనలో
> వున్నాడట పివి!

సత్తా గల నాయకుడి నేతృత్వంలో ఎన్నికల్లో తలపడాలి. ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డి వ్యవహార సరళిని గమనిస్తే ముఠానాయకుడిగా కొనసాగాలను కుంటున్నారే తప్ప అందర్నీ కలుపుక పోయే ధోరణి కనిపించడం లేదు. కాబట్టి విజయ భాస్కరరెడ్డి నాయకత్వంలో ఎన్నికలను ఎదుర్కొంటే 1983లో మాదిరిగానే అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ఎన్టీఆర్‌కు ధారాదత్తం చేయటం తథ్యమని స్పష్టమైంది. కాబట్టి విధిలేని పరిస్థితుల్లో విజయ భాస్కరరెడ్డిని పక్కనబెట్టి ఆఖరి కృష్ణుడ్ని రంగ ప్రవేశం చేయించాలన్న ఆలోచన వుంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ సమయంలో ముఖ్యమంత్రిని మారిస్తే పార్టీకి నష్టం కలుగుతుందన్న వాదన కూడా మరోవైపు వుంది. అయితే

కొరప 11 వ పేజీలో



అలనాటి చాణక్యుడే మీలో
పరకాయ ప్రవేశం చేసి వుండగా,
వేరే మంత్రదండమెందుకు, దండగ?

(మూడేళ్ల పరిపాలనా విజయోత్సాసంతో పివి)


## డా. సి.వి. రామన్ తెలుగు మీడియం హై స్కూల్

సరస్వతి నగర్, నెల్లూరు. ఫోన్: 28977



బి. శివకృప ప్రసాద్
రిజిష్టర్ నంబర్ :0875589
మార్కులు: 538/600

మార్చి 1994 జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో నెల్లూరు పట్టణ స్థాయిలో తెలుగు మీడియం విభాగంలో మొదటి స్థానం పొందిన మా విద్యార్థి చిరంజీవి బి. శివకృపప్రసాద్‌కు మా హార్దిక అభినందనలు.

విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు యాజమాన్యం
డా. సి.వి. రామన్ తెలుగు మీడియం హై స్కూల్

# వినాయక హాలుకు సీలు - ఎందుకంత ఆదుర్దా?

వినాయక హాలు వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. దేవాదాయ శాఖాధికారులు తమను అవమాన పరచే విధంగా ప్రవర్తించినందుకు నిరసనగా ఆరణి కుండప్పు మేస్త్రి సత్రం ధర్మకర్తలమండలి అధ్యక్షుడు శ్రీ కె. మారుతి ప్రసాద్, నలుగురు సభ్యులు పదవులకు రాజీనామా చేశారు. వీరి నలుగురు గౌరవుడులతో నిమిత్తం లేకుండా ఎండోమెంట్స్ డిప్యూటీ కమీషనర్ శ్రీ కెవి శేశవులు హాలుకు సీలు వేసారు.

సత్రం స్థలంలో అరవై ఏళ్ల క్రితం కట్టారు వినాయక హాలును. ఆ రంగనాథస్వామి దేవాలయానికి ఏడాదికి అక్షరాలా పదమూడు రూపాయల నెల బాడుగ. అతి కష్టంమీద చెల్లిస్తున్నారు. వినాయకహాలు, దానికి వెనుక వుంటే కొయ్యల మిల్లు కలిసి ఒకటిన్నర ఎకరా స్థలం వుంటుందని అంచనా. ఇప్పటి రేటులో ఆ స్థలం అమ్మితే కనీసం రెండు కోట్లు వస్తుంది. బ్యాంకు వడ్డీ లెక్క వేసినా ఏడాదికి ఇరవై లక్షల ఆదాయం. అంత విలువైన స్థలాన్ని అరవై ఏళ్ల నుంచి ఒకరి స్వాధీనంలోనే వుంచడం సమంజసం కాదు. దాన్ని స్వాధీనం చేసుకొని అమ్మకానికి పెట్టాలన్నది మంచి

> వేకువ ఝామున పోలీసు బందోబస్తుతో సీలువేశారు; నిరసనగా సత్రం ధర్మకర్తల మండలి సభ్యులందరూ రాజీనామా చేశారు; ఏమాశించి మంత్రి ఇంత ఆత్రంగా ప్రవర్తించినట్లు?

రోజుల్లో ఆ స్థలానికి విలువ లేదు. నామ మాత్రపు నేల బాడుగకు తీసుకొని నిర్మించారు. ఐదేళ్ల కొకసారి బాడుగ రివిజన్ జరుగుతూంది. ఇప్పుడు వారు ఏడాదికి 60వేలు బాడుగ చెల్లిస్తున్నారు. ఇతర దేవాదాయ ఆస్తులతో పోల్చిచూస్తే ఇది మంచి రేటే. ఎదురుగా వుండే రాఘవ విహార్ లాడ్జి యజమానులు ఉద్దేశ్యమే. కాని అది అమలు జరిగిన తీరులోని తొందరపాటు, ఆత్రం, స్పష్టమైన అధికార దుర్వినియోగం దీన్నొక వివాదాస్పద విషయంగా మార్చాయి.

వినాయక హాలు లీజు కాలపరిమితి 1991 లోనే తీరిపోయింది. వారు దాని పొడిగింపు జరగలేదు. ఏడాది క్రితం సత్రం ట్రస్టుబోర్డు డిప్యూటీ కమీషనరు కోర్టులో వారిపై కేసు దాఖలు చేసింది. కొయ్యల మిల్లు పరిస్థితి అదే. వారిటీవలే రాజీ ప్రతిపాదన క్రింద నెలకు 4 వేల బాడుగ చెల్లించడానికి ఒప్పుకున్నారు. ఆ కేసు డిసి కోర్టులో పెండింగ్‌లో వుంది. అయితే ఎవరి వత్తిడి ఫలితమోగాని, డిప్యూటీ కమీషనరు ఈ రెండు కేసులపైన ఖాళీ చేయుమని తీర్పు నిచ్చి, ఆ సమాచారం సంబంధితులకు ట్రస్టుబోర్డుకు తెలుపకుండా తొక్కిపెట్టి, నోటీసులు ఇచ్చినట్లు రికార్డు సృష్టించి, వారం రోజుల క్రితం హఠాత్తుగా స్థలం స్వాధీనానికి ప్రయత్నించారు. దేవుళ్లమంత్రి శ్రీ కలికి యానాదిరెడ్డి ఈ విషయంలో అసాధారణ శ్రద్ధ చూపారు. గంటగంటకు ఆయన నుంచి వచ్చే టెలిఫోన్ ఒత్తిడితో ఎండోమెంట్స్ శాఖ బెదిరి పోయింది. మొదట హాలు కూలగొట్ట డానికె అధికారులు సమాయత్తమైనారు. పోలీసు, రెవిన్యూ అధికారుల సహకారం కూడా అభ్యర్థించారు. అయితే న్యాయ సలహా అందుకు విరుద్ధంగా వచ్చింది. యాదవ సంఘాలు హాలు ముందు టెంటు వేసి ఆందోళన ప్రారంభించాయి. ట్రస్టు బోర్డు అధ్యక్షుడు, సభ్యులు అలజడికి పూనుకున్నారు. రగడ పెద్దదౌతుందని తెలుసుకున్న నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ కెకె రెడ్డి ఢిల్లీనుంచి హడావుడిగా హైదరాబాదు ట్రస్టు బోర్డు సభ్యులను ఫోన్‌లో సముదాయించి, కూలగొట్టే ఆలోచన మానుకొని, సీలు వేసి స్వాధీనం చేసుకొనేటట్లు రాజీ ప్రతిపాదన పెట్టారు. 18 తేది ఉదయం హాలుకు సీలు వేసు కోయారు. కాని, దీనికి సంబంధించిన కేసు ఒకటి 22 తేది కోర్టులో విచారణకు వస్తున్నందువల్ల అప్పటి వరకు షైం ఇమ్మని హాలు

కొరవ 7వ పేజీలో



జమీన్‌రైతు కావలి విలేఖరి, పండితుడు కేసరి సుందర రామశర్మను రామానాయుడు జయంతి సభలో తన స్వంత నిధితో సత్కరిస్తున్న డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, వెనుక మంత్రి వసల పెంచలయ్య

## నెల్లూరు సంగతులు

### మద్రాసు బస్టాండు దగ్గర మసీదు

సింహపురి మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ శాఖను గాంధీనగర్‌లో బాలాజీ గ్రూప్ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పివి ప్రసన్నరెడ్డి ప్రారంభించారు. గాంధీనగర్ ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారం తోపాటు మద్రాసు బస్టాండ్ వద్ద మసీదు నిర్మాణానికి సహాయ పడతామన్నారు. సంస్థ అధ్యక్షుడు ఎస్.డి. జమీర్ మాట్లాడుతూ జిల్లాలో 15 చోట్ల తమ సంస్థ బ్రాంచీలు ఏర్పాటుచేసి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ ఇబ్రహీం, షేక్ షఫీ, ఉదయగిరి నరసింహులు గౌడ్ పాల్గొన్నారు. గాంధీనగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షునిగా షేక్ సుల్తాన్, కార్యదర్శిగా డాక్టర్ దస్తగిరి ప్రమాణ స్వీకారం చేశారు.

### అప్రోచ్‌రోడ్లు వేయకుంటే మళ్లీ ఆందోళన

పలు ఆందోళనల ఫలితంగా పని ప్రారంభమైన విజయమహల్ గేటు వద్ద బాక్సు టైపు బ్రిడ్జి పని దరిదాపు పూర్తి కావచ్చింది. ఆగష్టు నెలాఖరుకు పూర్తి చేస్తామన్న రైల్వే అధికారులు జూన్ అఖరుకే పని పూర్తి చేయనున్నారు. రైల్వేశాఖ గత నాలుగు నెలలుగా బ్రిడ్జి పనిని అఘమేఘాలమీద జరిపిస్తుంటే మునిసిపాలిటి మాత్రం ఈరోజు వరకు అప్రోచ్ రోడ్ల పని పట్టించు కోకుండా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నది. బ్రిడ్జి ప్రారంభానికి ఇదో సమస్య కానున్నది. ప్రజల అవసరాల పట్ల మునిసిపాలిటీ నిర్లక్ష్య వైఖరి తగదని, ఇదే ధోరణి కొనసాగితే మళ్లీ ఆందోళన చేయక తప్పదంటున్నాడు మాజీ కౌన్సిలర్ పున్నం బసవయ్య.

### ఇందిరాభవన్‌లో పివి పటం

ప్రధానిగా పివి నరసింహారావు ప్రభుత్వం మూడేళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ 21

కొరవ 8వ పేజీలో

## సణుగుడు

### * బొక్కలో త్రోసి మక్కలిరగ దంతారట - అమ్మో, భయమేస్తూంది!

పాత్రికేయ వృత్తి అంటే పూలు, రాళ్లు రెండూ పైనొచ్చి పడుతాయి. అందులోనూ స్థానిక జర్నలిజంలో ఏ ప్రతి స్పందనైనా ప్రత్యక్షంగా వుంటుంది. ఎవరి గురించైతే వ్రాస్తామో, వారితో నేరుగా సంబంధాలుండడం, తరచు ఒకరికొకరు ఎదురుపడి, ముఖాలు చూసుకొనే పరిస్థితులుండడంతో స్థానిక జర్నలిజం ఎప్పుడూ కత్తిమీద సామే! తిట్టేవాళ్లు నేరుగా వచ్చి తిట్టిపోతారు; పొగిడేవాళ్లు సమక్షంలోనే ప్రశంసిస్తుంటారు. రెండింటినీ విని విననట్లు వుండగల్గితేనే వంటికి ఆరోగ్యం. తిత్తే క్రుంగిపోయి, పొగిడితే పొంగిపోవడం ఎప్పుడూ ప్రమాదకరం. ఈరోజు తిట్టిన వారే రేపు పొగిడే పరిస్థితి రావచ్చు; ఈరోజు ఆకాశానికెత్తేసే వారే రేపు పాతాళానికి త్రొక్కేయాలని కనిబూనవచ్చు. నాకెందుకనో రాజకీయ వాదులు, అధికారుల చేత అధికంగా శాపనార్థాలు తినేవాడే సమర్థుడైన స్థానిక పాత్రికేయుడని నమ్మకం. వారు చేసే తప్పులు ఎంత ఎక్కువగా ఎత్తి చూపితే, అంత తీవ్రంగా వారి నిష్ఠూరాలు భరించవలసి వుంటుంది. తిట్లు, శాపనార్థాలు, నిష్ఠూరాలు.

డోలేంద్ర

కొరవ 8వ పేజీలో






# నెల్లూరు ముచ్చట్లు

## విమర్శకుడు

### పెంచలయ్య

జిల్లామంత్రి శ్రీ పసల పెంచలయ్య 21 తేది నెల్లూరు వచ్చారు; 23తేది తిరిగి వెళ్లారు.

### రంగడి భూములు ఇళ్ల స్థలాలకు వేలం

శ్రీ తల్పగిరి రంగనాథస్వామికి చెందిన 4 ఎకరాల 78 సెంట్ల భూమి అమ్మకానికి పెట్టారు. జూలై ... 10 సెంట్ల (60అంకణాలు) చొప్పున అమ్ముతారు. స్థలం పుంతేరి- హరనాథపురం దక్షిణపు చివర, సర్వేపల్లి కాలువ కట్టను ఆనుకొని! పిడబ్ల్యుడి ఆఫీసు వెనుకగా, బైపాస్ రోడ్డునుంచి దేవుడికి వున్న ఇతర భూముల మీదుగా వీటికి రోడ్డు, బ్రిడ్జి ఏర్పరచే ప్రతిపాదన వుంది. చాలా విలువైన స్థలాలు- వివరాలు దేవాలయంలో విచారించవచ్చు.


నూనె తీసిన వేరుశెనగ చెక్క

(G.N.D.O.C.)

GROUND NUT DE - OILED CAKE

మా వద్ద నూనె తీసిన వేరుశెనగ చెక్క, కోళ్లకు, చేపలకు, రొయ్యల పెంపకం దార్లకు మేతతో ఉపయోగపడు అధిక ప్రొటీన్లు కలిగినది. సరసమైన ధరకు ఎల్లవేళలా లభించును. కావలసిన వారు సంప్రదించండి.

శ్రీ ప్రియాంక ఆగ్రో ఎంటర్‌ప్రైజస్ (ప్రై) లి.

C/o. శ్రీ ధనలక్ష్మి ఆగ్రో ఆయిల్స్ (ప్రై)లి.,
వావిలేటిపాడు, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు.
ఫోన్లు ఫ్యాక్టరీ: 23937, 28184
ఆఫీసు: 24020


### జిల్లా అధికారులకు సూర్యప్రకాశ్‌రెడ్డి ఫోను

ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ సూర్యప్రకాశ్‌రెడ్డి గతవారంలో నెల్లూరులోని ముఖ్యమైన అధికారులకు ఫోన్‌చేసి, జిల్లాలో 'తమవర్గం' ఏదో వివరించి, వారి మాటే చెల్లుబాటు కావాలని, పెద్దాయన మనసు ఎరిగి ప్రవర్తించు కోవాలని ఆదేశించినట్లు వినికిడి. అటువంటి విషయాలు ధృవపడవు కదా!

### రొట్టెల పండుగ

రొట్టెల పండుగ ఈసారి ఒకటికి మూడు రోజులు జరిగింది. మొహరం పండుగ తేది నిర్ణయంలో అస్పష్టతవల్ల భక్తులు గందరగోళపడి ముందుగానే వెర్రిగా వచ్చేశారు. పోలీసు ఎంతో ముందు జాగ్రత్తగా వ్యవహరించింది కాబట్టి, ట్రాఫిక్ సమస్య ఏర్పడలేదు. భక్తులు నింపే హుండీలను తన్నుక పోవడానికి దర్గా నిర్వాహకులు మూడు వర్గాలుగా ఏర్పడి, గ్... ... ... గొడ్డలు, స్టేలు వరకు వెళ్లింది వ్యవహారం. వక్ఫ్‌బోర్డు జోక్యమూ ఫలించలేదు.

చెరువులో లారీలు కడిగిన ఆయిల్ మడ్డి, మోటారలతో నల్లటి బురద మాత్రం యథాతథం. కోరికలు తీరే సంగతి దేవుడెరుగు కాని, ఆ నీళ్లలో తడి యాడిన రొట్టెలు తింటే ఆస్పత్రి పాలు కావడం మాత్రం ఖాయం. పిడబ్ల్యుడి అధికారులు, దర్గా నిర్వాహకులు రొట్టెల పండుగ కోసమైనా అక్కడ లారీలు కడగడం నిరోధించ కూడదా?

### వినాయక హాలు స్టే

వినాయకహాలుకు సీలు వేయడం, దాన్ని పగలు గొట్టడానికి కూడా ఎండోమెంట్స్ అధికారుల నిర్ణయం తీసుకోవడంపై హైకోర్టు స్టే ఉత్తర్వులు మంజూరు చేసినట్లు తెలుస్తూంది. వివరాలింకా అందలేదు.

### జగదీశ్‌కు అంతర్జాతీయ అవార్డు

విఆర్ కాలేజి ఫిజిక్స్ లెక్చరర్, ప్రస్తుతం మద్రాసులోని 'మురుగప్ప చెట్టియార్ రీసర్చి సెంటర్' డైరెక్టర్‌గా వున్న డాక్టర్ ఎ. జగదీశ్ ఒక ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. అమెరికాలోని, సియాటిల్‌కు చెందిన ''మార్గరెట్ నోబుల్ ఫౌండేషన్'' సంస్థ జగదీశ్‌కు విజ్ఞాన పరిశోధన అవార్డు ప్రకటించింది. ఈ ఫౌండేషన్ ప్రతి ఏటా వైజ్ఞానిక రంగంలో అవిరళ కృషి జరిపిన ఒక శాస్త్ర వేత్తకు ఈ అవార్డు ప్రదానం... ... ... రంగంలో జగదీశ్ ... పరిశోధనకు సముచితమైన గుర్తింపు ఇది. జగదీశ్‌కు ఇటువంటి అవార్డులు మంచినీళ్లప్రాయం. ఆయన ఎప్పుడో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిపోయారు- ప్రపంచ బ్యాంకు, యునెస్కో ... సంస్థలలో నిపుణుడుగా, కేంద్ర ప్రభుత్వ కమిటీలు పదింటికి సభ్యుడుగా వున్నారు జగదీశ్. ప్రపంచంలోని ఎన్నో రీసర్చి సెంటర్లకు ఆయన సలహాదారు. ఆయన వ్యాసాలు ప్రచురించని అంతర్జాతీయ పత్రికలు లేవు. అమెరికా, గ్రీస్, ఫిలిప్పీన్స్‌లలో జరిగిన పలు ప్రపంచ స్థాయి సదస్సులకు జగదీశ్ ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు.

జగదీశ్‌కు ఎన్ని అభినందనలు చెప్పినా తక్కువే!

### చెక్‌పోస్టుపై దాడి

నెల్లూరు వెంకటేశ్వర పురం దగ్గర వుండే కమర్షియల్ ట్యాక్సెస్ చెక్ పోస్టుపై ఎసిబి అధికారులు దాడి జరిపారు. అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిని పట్టుకొని, ప్రక్కకు నెట్టి ఎసిబి అధికారులే వారి సీట్లో కూర్చున్నారట. వారక్కడ వున్న ఆరు గంటల లోపల పన్నురూపంలో 66 రూపాయలు వసూలైతే, అడగకుండానే 4 వేలు లంచం వచ్చిందట. ఎసిబి డిఎస్‌పి శ్రీ ఐ. దామోదర్ దాడి నిర్వహించారు.

చెక్ పోస్టులలో గంటకు వెయ్యి రూపాయల ఆదాయం పెద్ద గొప్ప విశేషమేమీ కాదు.


శాంతినికేతన్ జూనియర్ కాలేజి

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ)

R.C.No. 171/E3 - 2/ 94 - 95

మిలటరీ కాలనీ, నెల్లూరు - 4. ఫోన్: 27373

అడ్మిషన్లు ప్రారంభమయినవి

నేడు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్. పదవ తరగతికి కాలం చెల్లింది. పదవ తరగతిలో ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణులయిన విద్యార్థులు కూడా కొన్ని సందర్భాలలో ఇంటర్మీడియట్‌లో కనీసం ఒక అంకె మార్కు కూడా పొంద లేక పోతున్నారు. అంటే అవసరమైన కనీస విద్యార్హత అయిన ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పొందలేక పోతున్నారన్న మాట. దీనికి కారణం పటిష్టమైన విద్యా పునాదులు లేకపోవడం పై విషయాల్ని దృష్టిలో వుంచుకుని

జూనియర్ ఇంటర్‌తో పాటు EAMCET శిక్షణ

భవిష్యత్తులో APPSC, మరియు UPPSC పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, ఇంటర్మీడియట్ స్థాయి నుండే బోధించుటకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేయబడి అమలు పరచబడుతున్నది.

అందరికీ అందుబాటులో వుండే విధంగా ఫీజులు.

సైన్సు విద్యార్థులకు పూర్తి స్థాయి ప్రాక్టికల్స్ నిర్వహించుటకు అన్ని వసతులతో కూడిన లేబొరేటరీ సౌకర్యం కలదు.

గ్రూపులు: M.P.C., Bi.P.C. తెలుగు / ఇంగ్లీషు మీడియం
H.E.C., C.E.C., M.E.C., తెలుగు మీడియం మాత్రమే

M. Moses, Correspondent

## వినాయక హాలు

4 పేజీ కొరవ

యాజమాన్యం, ట్రస్టుబోర్డు కలెక్టరు అధికారులను, జెజె రెడ్డిని కోరారు. వారు సరేనన్నారట. కాని మంత్రి ఒప్పుకున్నట్లు లేదు. అప్పటి కప్పుడు సీలు పడిపోవాల్సిందే నన్నారట. హోంమంత్రి, మాజీ ముఖ్యమంత్రి నెల్లూరు పర్యటనలో వున్నందువల్ల తగిన బందోబస్తు చేయలేమని, ఒక్కరోజా, ఆగమని పోలీసు అధికారులు అడిగినా విన్పించుకోలేదు. ఆదివారం దాటితే కోర్టు జోక్యం వుంటుందనే భయంతో, సోమవారం వేకువ ఝామున, 5 గంటలకు కోర్టులు తెరవడానికి ముందుగానే ఎంఆర్‌ఓ సమక్షంలో మందీ మార్బలంతో వెళ్లి సీలు వేసేశారు. హాలు సిబ్బంది అడ్డం రాబోతే ప్రక్కకు నెట్టేశారు.

హాలుతో పాటుగా, వెంకట్రామా అండ్‌కో, దాని ప్రక్కనే వున్న మందుల షాపులకూ ఖాళీచేయమని నోటీసు ఇచ్చారు. వెంకట్రామా అండ్‌కో వారు నెలకు రు.500ల బాడుగ చెల్లిస్తున్నారు; ఈ ఏడాది నుంచి 35 శాతం పెంచడానికి అంగీకరిస్తూ ట్రస్టు బోర్డుకు పిటిషన్ కూడా పెట్టుకొన్నారట. మందుల షాపువారు నూరు శాతం బాడుగ పెంచడానికి అంగీకరించారట. చట్టం ప్రకారం వారిని ఖాళీ చేయించడానికి లేదు. కాని వారి అభ్యర్థనలను అధికారులు విన్పించుకోవడం లేదు. యూనియన్ బ్యాంకుకు కూడా నోటీసు ఇస్తున్నారు. ఈ భవనాలన్నీ ఖాళీచేసి, కూలగొడితే సువిశాల స్థలం టౌన్ మధ్యలో లభిస్తుంది. అటువంటి ఆస్తి పొందడం మామూలుగా అసాధ్యం. ఈ స్థలాన్నంతటినీ ఒక బిట్‌గా అమ్మితే, కొనగల్గిన వారు చాలా కొద్దిమందే వుంటారు. ఆ కొద్ది మందిలో ఎవరి ప్రీత్యర్థమో మంత్రి యానాది రెడ్డి గారు [illegible] తీసుకున్నా[illegible]

అయితే ఇదే ట్రస్టుకి సంబంధించి, ఇదే స్థలం ఆనుకొని ఉయ్యాల కాలువ వరకు చాలా స్థలం ఆక్రమణలకు గురై వుందని, విచారణ జరిపించి ఆ స్థలం స్వాధీనం వీలు కాకుంటే కనీసం మార్కెట్ ధరైనా వసూలు చేయడం అవసరమని ట్రస్టుబోర్డు ఎండోమెంట్ అధికారులకు చాలాసార్లు విన్నవించింది. దాని మీద ఆర్‌డిఒ విచారణకు కూడా అభ్యర్థించారట. కానీ ఆ ఫైలు సంగతి ఏమైందో అర్థమే కావడం లేదని బోర్డు ఛైర్మన్ శ్రీ మారుతి ప్రసాద్ ఆరోపణ. చిల్లి గవ్వ ఆదాయం లేకుండా ఆక్రమింపబడిన స్థలాన్ని స్వాధీనం చేసుకోమని అడిగితే పట్టించుకోకుండా, ఎంతో కొంత ఆదాయం ఇచ్చేవారిని మెడబట్టి బయటకు త్రోయడానికి యానాదిరెడ్డిగారు ఎందుకు ప్రయత్నిస్తున్నారు? ఆఫీసర్లపైన అంత ఒత్తిడి ఎందుకు తెచ్చారు ? జిల్లాలో, రాష్ట్రంలో ఇంతకంటే విలువైన దేవుళ్ల ఆస్తి ఎన్నోచోట్ల వుంది కదా, వాటన్నింటిపైనా లేని శ్రద్ధ, దీనిపైన మాత్రమే ఎందుకు కల్గింది ? ఆయన కిందులో "స్వలాభం" ఏమిటి? ఎవరి నుంచి ఏమి ఆశించి ఆయనింత పబ్లిక్‌గా దేవుళ్ల ఆస్తిని అన్యాక్రాంతం చేయడానికి ఆదుర్దా పడుతున్నారు ?అన్న ప్రశ్నలకు సమాధానం జనమే వెదుక్కోవాల్సి నట్లుంది.

## మాగుంట

2 పేజీ కొరవ

రెడ్డి పై దాడులు చెప్పినట్లున్నారు. ఆనం సంజీవ రెడ్డి గురించి కూడా ప్రధానికి ఫిర్యాదు చేశారు. తనను ఢిల్లీ స్థాయికి పెంచి, ప్రధానికి తన పేరు జ్ఞాపకం చేసి నందుకు సంజీవ రెడ్డి ఎంత సంతోష పడి వుంటాడో!


**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు పొగతోట మూడు సినిమా హాళ్ల ఉత్తరం గేటు ఎదురు. ఇల్లు W16/1045 (40 అంకణాల స్థలంలో) 15 అంకణముల కట్టుబడి గలదు. వివరములకు ఇంటి ఓనరును సంప్రదించండి.

ఎమ్. ప్రభాకరరావు



మా విజయ స్పెషల్ & డీలక్స్ వక్కపొడి 1 కిలో కొన్నవారికి స్కూలు బ్యాగ్ ఉచితంగా యివ్వబడును.

స్కూల్ బ్యాగ్ వుచితం

**విజయ వక్కపొడి**

ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 23372

ఈ సదవకాశం

31.7.94 వరకు మాత్రమే



**శ్రీ బి. స్వామిదాస్ బాలికల జూనియర్ కళాశాల**

(ప్రభుత్వముచే గుర్తింప బడినది)

బాలాజీనగర్, నెల్లూరు. ఫోన్స్: 28528, 26582

**M.P.C., Bi.P.C., C.E.C., H.E.C.,**

గ్రూపులు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో కలవు

ఏ ఇతర కోచింగులు అవసరము లేకుండా అధ్యాపకుల విద్యార్థుల నిరంతర సమిష్టి కృషి వలన అత్యుత్తమ ఫలితాలను సాధించుచున్న సంస్థ.

**1993-94 Sr. Inter Results M.P.C.100%, Bi.P.C.70%, C.E.C. 90%.**

Jr. Inter అడ్మిషన్లకు అప్లికేషన్లు ఇవ్వబడుచున్నవి.

ఇతర కళాశాలల విద్యార్థులకు Sr. Inter నందు అడ్మిషన్లు జరుగుచున్నవి.

హాస్టలు వసతి కలదు.

లేడీ వార్డన్ కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

**శ్రీ బి. స్వామిదాస్ ఇంగ్లీషు మీడియం హై స్కూలు**

(ప్రభుత్వముచే గుర్తింపబడినది)

గత 24 సంవత్సరాలుగా S.S.C. పబ్లిక్ పరీక్షలలో స్టేట్ II Rank సైన్సు సబ్జెక్టు నందు, స్టేట్ I Rank మొ. ఎన్నో రికార్డులను సృష్టించి 93 - 94 S.S.C. నందు 500 మార్కులు పైగా సాధించిన 15 మంది విద్యార్థులకు 532/600, 522, 518, 517, 514, 514, 511, 508, 504, 504, 503, 503, 503, 500 మరియు సైన్సులో 99, లెక్కలు 98 మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేస్తున్న మా విద్యా సంస్థ

**I Class: 86 II Class: 11 III Class: 1 Results: 90%**

ఈ సంవత్సరము నుండి 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకముగా రెసిడెన్షియల్ కోచింగు ప్రారంభించ బడినది.

అన్ని క్లాసులకు హాస్టలు వసతి కలదు.





"నువ్వుండాలి నూరేళ్లు"

జూన్ 28 పుట్టినరోజు

పెళ్లకూరు వసంతకుమార్ రెడ్డి

## జనవాణి

3వ పేజీ తరువాయి

### పాకిస్తాన్ దుర్నీతిని అడ్డుకోవాలి

గత ఏడాది నవంబర్‌లో 'హజ్రత్‌బల్' సంక్షోభం ఎటువంటి రక్తపాతం లేకుండా ముగిసిందని హాయిగా ఊపిరి పీల్చుకున్నాం. ఈ మధ్య ప్రతి అంతర్జాతీయ వేదిక పైనా కాశ్మీర్ సమస్యను ప్రధాన సమస్యగా వెలెత్తి చూపుతూ, తమదే కాశ్మీర్ అని అడుగడుగునా భారత వ్యతిరేక వాదాన్ని ప్రచారం చేస్తున్నది పాకిస్తాన్. ఇటీవల పాకిస్తాన్ దూరదర్శన్‌లో ముహాసిరా (ముట్టడి) అనే ధారావాహికను ప్రసారం చేస్తున్నది. ఈ సీరియల్‌లోని ప్రధానాంశం హజ్రత్‌బల్ సంక్షోభమే. దీనిలో మిలిటెంట్లను స్వాతంత్ర్య సమర యోధులుగా, దర్గాలో బందీలైన మహిళలను భద్రతా దళాలు వేధించినట్లుగా చూపారు. భారత భద్రతా దళాలే హింసను పురికొల్పుతున్నట్లు చూపారా సీరియల్‌లో. మనదేశం అనుసరించే విదేశాంగ విధానం పైనా విమర్శలు గుప్పించారు. భారతదేశ వున్నతాధికారులు ఈ సీరియల్‌ను చూసి అందులోని ప్రతికూలాంశాలను అంతర్జాతీయ వేదిక పైకి తెచ్చి ఆ సీరియల్‌ను ఆపే ప్రయత్నం చెయ్యాలి.

సికింద్రాబాదు -ఎం. నరసింహారావు

### లేబరు డిపార్టమెంట్ వుండీ... లేనట్లే!

షాపులు, రైసు మిల్లులు, గుడ్డలంగళ్లలో పనిచేసే గుమాస్తాల పరిస్థితి చాలా దారుణంగా దుర్భరంగా వుంది. రోజుకు 15 గంటలు పనిచేస్తూన్నా జీతం నెలకు 400 రూపాయ లిస్తున్నారు. ఈ విషయాలన్ను పట్టించుకొని సంస్కరించ వలసిన లేబర్ డిపార్టమెంట్‌లో ఉలుకు - పలుకు లేదు. ఎన్ని సంవత్సరాల పాటు అంగళ్లలో పనిచేసినా నిలిచి పోయేటప్పుడు వుత్త చేతులతో పోవాల్సిందే. బేల్దారి కూలీలకు రోజుకు 50 రూపాయలు కూలి యిస్తుంటే, బేల్దారు 75 రూపాయలు సంపాదిస్తున్నారు. రిక్షా కూలి రోజుకు 100 రూ. ఆటో డ్రైవర్ 200 రూ. సంపాదించు కుంటున్నారన్నది వాస్తవం. కనీస జీతం చట్టం వున్నా అమలు జరిపే వారే లేరు. బియ్యం, నూనె, చక్కెర, కందిపప్పు, కిరసనాయలు, సబ్బు వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇటువంటి కాలంలో 400 రూపాయల జీతం ఏ మూలకి సరిపోతుంది ఇప్పటికైనా కార్మిక శాఖ మేలుకొని ప్రతి ఒక్కరికి కనీసం నెల జీతం వెయ్యి రూపాయలు ఇప్పించే విధంగా చట్టం చెయ్యాలి. గుమాస్తాల దైన్యస్థితిని అర్థంచేసుకుని ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని మనవి.

-పి.వి. రమణయ్య

నెల్లూరు

### నెల్లూరు ఫోన్ల తీరే వేరు!

యంత్రాల స్థాయి బాగా క్షీణించి నందువల్ల, సాంకేతిక లోపాల వల్ల, నిర్వహణా సామర్థ్యం దిగజారి నందువల్ల నెల్లూరు ఫోన్లు కేవలం అలంకార ప్రాయంగా వున్నాయి. నెలలో ఏ ఫోను కూడా పది రోజులు పనిచేయదు. పనిచేసినా రాంగ్ కాల్స్ రాంగ్ బిల్స్‌తో వాడకం దార్లు సతమతమై పోతున్నారు. ఎవరి ఫోను, నెలలో ఎన్ని రోజులు పనిచేసేది ఎవరూ చెప్పలేని పరిస్థితి. కేంద్ర టెలికాం శాఖ మంత్రి గారు చెప్పినట్లు జాతీయ స్థాయిలో టెలిఫోన్ల సామర్థ్యం 45 శాతమేనట. ప్రభుత్వ రంగంలోని ప్రజోపయోగ శాఖ ఇంత దిగజారి పోయిందంటే మన దేశ అభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని చెప్పే నాయకులు ఒకసారి ఆలోచించాలి!

నెల్లూరు -ఆచార్య పి.సి. రెడ్డి

### 50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువాయి

ఆంధ్రయూనివర్సిటీ ఎన్నికలు గూడ యిప్పుడొచ్చాయి. హెడ్ మాస్టర్ల తరపున మన కనుపర్తి సుబ్రహ్మణ్యంగారు నిలుస్తున్నారు. ఇది వరకు ఎప్పుడూ నెల్లూరుకు ఛాన్సులేదు. ఈమాటైనా అవకాశం యివ్వడం మంచిది. అభ్యర్థి యోగ్యుడు, అర్హుడు.

* * *

గోపాలరెడ్డిగారి టాగూర్ అనువాదాలు 'కచదేవయాని-కర్ణకుంతి -గాంధారి ఆవేదన కొంత భాగం, 18 తేది రెడ్డిగారు పి.వి. కృష్ణయ్యగారి మిత్ర గృహంలో కర్ణపేయంగా చదివి వినిపించారు. చిత్రాంగద కంటె రుచిగా వున్నవన్నారు రసికాళి. దువ్వూరు కోకిల గారి "గులిస్తాన్" పఠనోత్సవం గూడ జరిపితే బాగుండునని నాసలహా.

### కోవూరు సబ్ కోర్టులో

O.P. 5/91

పర్వాభట్ల వెంకట సుబ్బరామయ్య

-పిటీషనరు

1. పర్వేపల్లి శీతారామయ్య వగైరా

-రెస్పాండెంట్లు

To

8. గుండ్ల క్రిష్ణమ్మ. 9. గుం[illegible] లక్ష్మమ్మ. 10. గుండ్ల విజ[illegible] 11.గుండ్ల ప్రమీల

సాకిన్: బుచ్చిరెడ్డి పాళెం

**నోటీసు**

పై నెంబరున దావాలో వారిని Pauper గా declare చేయమని పిటీషను దాఖలు చేశి యున్నందున మీకు గల అక్షేపణలను 29.6.94 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపు కోవలసినది లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.

S.V. Sarma
Advocate for Plaintiff


నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సిల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సిల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది, దీర్ఘకాలం మన్నుతుంది.

నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషితా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అనుబంధ సంస్థలు

Estd: 1988 ✆ : 25199

Dr. Sarvepalli Radhakrishnan

## SCHOOL OF SECONDARY EDUCATION

Somasekharapuram, Behind Jayabharath Hospital, Nellore - 524 003.

## S.S.C. Results (1993 - 94) IV Batch *ALL FIRST CLASSES*




Estd: 1994 ✆ : 25199

Dr. Sarvepalli Radhakrishnan

## JUNIOR & DEGREE COLLEGE

(A Centre of Career Guidance)

Tekkemitta Extension (Near New Under Bridge) Nellore - 524 003.

మన భారతదేశంలో 1993 వరకు "Employment Exchanges" లో నమోదు చేసుకొన్న వారి సంఖ్య 3 కోట్ల మంది దాటింది. వాస్తవంగా నమోదు కాని నిరుద్యోగుల సంఖ్య కలుపుకొంటె ఇది 5 కోట్లు దాటుతుంది. వీరిలో అనేక వేల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు వుండడం శోచనీయం. 26 సంవత్సరాల వయస్సు నిండితే కొన్ని ఉద్యోగాలకు అనర్హులు. 28 సంవత్సరాల వయస్సు నిండితే దాదాపు అన్ని ఉద్యోగాలకు అనర్హులు. 33 సంవత్సరాలు వయస్సు దాటితే ఏ ఉద్యోగానికి అర్హతలేదు. ఇట్టి పరిస్థితులలో ఇప్పటి వరకు నిరుద్యోగులుగా వున్న వారి భవిష్యత్తు ఏమిటి అనేది ప్రభుత్వానికి, తల్లిదండ్రులకు, యువతకు ఊపిరి ఆడని పరిస్థితిగా వుంది.

అందుచేత ఇంటర్ మీడియట్ చదువుతూ (16 సంవత్సరముల) యువత, డిగ్రీ చదువుతున్న (18 సంవత్సరముల) కాబోవు పట్టభద్రులు అకడమిక్ కోర్సుతో పాటు పోటీ పరీక్షలకు కూడా తయారవుతూ, తగిన సామర్థ్యము, అవసరమైన నైపుణ్యత సమకూర్చుకొని 21 సంవత్సరాలు నిండిన పట్టభద్రులు పోటీ పరీక్షలలో నెగ్గి ఒక మంచి ఉద్యోగము అతి స్వల్పకాలములోనే పొందుటకు అనువైన విధముగా మా జూనియర్ మరియు డిగ్రీ కాలేజిని స్థాపించు చున్నాము.

1980 లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌ను స్థాపించి ఇప్పటికే 4, 200 ఉద్యోగములను (Banks, LIC, Central & State Services etc) సాధించుటకు తోడ్పడినాము. కాని కొంత మంది మెరుగైన విద్యార్థులు మా కోచింగ్‌లో చేరినప్పుడే వారు ''2 లేదా 3 సంవత్సరముల క్రితమే అంటే డిగ్రీ స్థాయిలోనే IAS, IPS వంటి ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగములకు ప్రయత్నించి వుంటే వారి భవిష్యత్తు బాగుగా ఉండేందని'' మా సంస్థలోని ఉపాధ్యాయ బృందం తలచేది. సరియైన శిక్షణతో, సమగ్రమైన పరీక్షలకు తయారీతో మా ఉపాధ్యాయులే కొంత మంది IAS మరియు State Group I Services కు సెలక్టు ఐనారు. వారి స్ఫూర్తితో యువతకు కొంత చేయూత నివ్వాలనే సదుద్దేశముతో ఈ ''కెరియర్ గైడెన్స్'' కాలేజిని స్థాపించుచున్నాము.

**అడ్మిషన్లు**

ఇంటర్ - M.P.C., Bi.P.C., C.E.C., H.E.C.,

డిగ్రీ - B.Com., B.A., [H.E.P] [తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం]

**జూనియర్ ఇంటర్‌తో పాటు [M.P.C., Bi.P.C.], EAMCET కోచింగ్ ఇవ్వబడును.**

**క్లాసుకు 40 మంది విద్యార్థులు - సీనియర్ అధ్యాపకులచే కోచింగ్ - నిపుణులైన అధ్యాపకులచే పోటీ పరీక్షలకు శిక్షణ.**

ఫస్ట్‌క్లాసులో పాసైన వారికి అడ్మిషన్ ఇవ్వబడును. S.S.C. లో 80% and above, Inter లో 75% and above వారికి Fee లో రాయితీ కలదు.

డిగ్రీ అయిన వెంటనే ఒక మంచి ఉద్యోగం తమ పిల్లలు సాధించే విధంగా తల్లిదండ్రులు మాతో సహకరించాలని కోరుతున్నాము.

**అడ్మిషన్లు జరుగుచున్నవి**

ఇంటర్ క్లాసులు ప్రారంభం: 30.6.94

డిగ్రీ క్లాసులు ప్రారంభం: 17.7.94

కళాశాల సొంత భవనములు నిర్మాణములో ఉండుట చేత ప్రాస్పెక్టస్ కొరకు Dr. S.R.K. College of Commerce, Jawaharlal Road, Nellore -3 లో సంప్రదించండి.
Phone: 25199

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,